Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply



Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక



ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets



సోమవారం 02-03-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 263 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## నాగ్‌పూర్‌లో భారీ పేలుడు



## పలు అంతర్జాతీయ విమానాలు రద్దు



## మహాసముంద్‌లో సరెండర్ వికాస్ లొంగుబాటు




## యూఎస్ ఎంబసీలపై ఇరాన్ దాడులు.. మళ్లీ ట్రంప్ వార్నింగ్



## చరిత్రలోనే అత్యధిక గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదు



## మధ్యప్రాచ్య యుద్ధ పరిస్థితుల ప్రభావం.. సిబిఎస్ఈ పరీక్షలు వాయిదా




## కుమార్తెను నదిలోకి విసిరేసిన మహిళ.. ఆమె దూకబోగా కాపాడిన వ్యక్తి



# పాకిస్తాన్‌లో అదుపుతప్పిన పరిస్థితి

## కాల్పుల్లో 12 మంది మృతి



న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): ఇరాన్‌పై అమెరికా మరియు ఇజ్రాయెల్ సంయుక్త దాడులు, అలాగే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణ వార్తలతో పాకిస్తాన్ అట్టుడుకుతోంది. ఆదివారం కరాచీలోని అమెరికా కాన్సులేట్ వెలుపల జరిగిన నిరసనలు తీవ్ర హింసా రూపం దాల్చాయి. నిరసనకారులను అడ్డుకునే క్రమంలో అమెరికా మెరైన్ సెక్యూరిటీ సిబ్బంది జరిపిన కాల్పుల్లో కనీసం 12 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు.

ఇరాన్ నేత ఖమేనీ మరణానికి నిరసనగా షియా సంఘాలు కరాచీలోని దౌత్య ప్రాంతం వైపు భారీ ర్యాలీ నిర్వహించాయి. నిరసనకారులు వాషింగ్టన్ మరియు టెల్ అవీవ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బారికేడ్లను తోసుకుని అమెరికా కాన్సులేట్ లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాన్సులేట్ రక్షణలో ఉన్న అమెరికా మెరైన్లు కాల్పులు జరిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అయితే, ఈ మరణాల సంఖ్యను పాక్ ప్రభుత్వం లేదా అమెరికా అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది.

కరాచీలోనే కాకుండా పాకిస్తాన్‌లోని ఇతర ప్రధాన నగరాల్లోనూ నిరసనలు మిన్నంటాయి. లాహోర్‌లో వందలాది మంది నిరసనకారులు అమెరికా కాన్సులేట్ వెలుపల బైఠాయించారు. రహదారిపైనే ప్రార్థనలు నిర్వహించి అమెరికా వ్యతిరేక నినాదాలు చేశారు. పోలీసులు భారీగా మోహరించినప్పటికీ ఇక్కడ ఎలాంటి హింస నమోదు కాలేదు. మరోవైపు ఉత్తర పాకిస్తాన్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిరసనకారులు ఐక్యరాజ్యసమితి కార్యాలయ భవనానికి నిప్పు పెట్టారు. ప్రాణనష్టం జరగనప్పటికీ ఆస్తి నష్టం భారీగా సంభవించింది.

# చనిపోతావని చెప్పిన జ్యోతిష్యుడు.. భయంతో యువతి ఆత్మహత్య



న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): పొట్టకూటి కోసం జ్యోతిష్యం చెప్పుకునే వ్యక్తి మాటలకు భయపడి నవవధువు ఆత్మహత్య చేసుకుంది. ఈ షాకింగ్ ఘటన ఎక్కడో పల్లెటూరిలో కాదు..సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా గా పేరుగాంచిన బెంగళూరులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటక రాజధాని బెంగళూరు సమీపంలోని యశ్వంతపుర సమీపంలోని బాగలకుంటె ప్రాంతానికి చెందిన 27 ఏళ్ల విద్యాజ్యోతి, ఒక ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుంది. గత కొంతకాలంగా వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న విద్యాజ్యోతి కొడగు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తిని ప్రేమించింది, వారిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించడంతో తొమ్మిది రోజుల క్రితమే వారి వివాహం జరిగింది. అయితే, వివాహం తర్వాత తన వైవాహిక జీవితం ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్న కుతూహలం తో ఆమె ఒక జ్యోతిష్యుడిని సంప్రదించింది. విద్యాజ్యోతి భవిష్యత్తును పరిశీలించిన ఆ జ్యోతిష్యుడు, ఆమెకు 'అల్పాయుష్షు' ఉందని, వివాహం తర్వాత కేవలం రెండేళ్లలోనే విడాకులు తీసుకుని విడిపోతారని చెప్పి తీవ్రంగా భయపెట్టాడు. ఈ గండాన్ని తప్పించుకోవాలంటే తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేయాలని, చివరి రోజైన శుక్రవారం నాడు ధరించిన తాళిని (మంగళ సూత్రాన్ని) తీసి అమ్మవారికి సమర్పించాలని సూచించాడు.

# జీహెచ్‌ఎంసీ-1955 చట్టానికి సవరణ

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్)పై ఫోకస్ పెట్టింది. మున్సిపల్ శాఖను హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవలప్‌మెంట్ (ఔటర్ రింగ్ రోడ్డు లోపల), మున్సిపల్ అడ్మినిస్ట్రేటన్ డిపార్ట్ మెంట్ (ఓఆర్ఆర్ వెలుపల) విభజించిన సర్కార్ అర్బన్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. దీని పరిధిలో ఉన్న టీసీయూఆర్‌కు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇప్పటికే కోర్ అర్బన్ రీజియన్‌లో జీహెచ్‌ఎంసీ చట్టాన్ని అమలు చేస్తున్నారు. దీని స్థానంలో కొత్తగా 'క్యూర్ యాక్ట్' తీసుకురావడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు.

మూడు మున్సిపల్ కార్పొరేషన్లు

650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను విలీనం చేయడంతోపాటు 300 వార్డులుగా విభజించారు. తర్వాత దీన్ని 150 వార్డులతో కొత్తగా జీహెచ్‌ఎంసీ, 76 వార్డులతో సీఎంసీ, 74 వార్డులతో ఎంఎంసీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పునర్విభజన సమయంలో జీహెచ్‌ఎంసీ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. కానీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో జీహెచ్‌ఎంసీ చట్టాన్ని ఎలా అమలు చేస్తారనే చర్చ జరుగుతున్నది. మూడు మున్సిపల్ కార్పొరేషన్లు వేర్వేరుగా ఉన్నప్పుడు చట్టాల్లో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్‌లకు వర్తించే విధంగా 'క్యూర్' చట్టాన్ని తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.




## ఖమేనీపై గుప్త దాడి

- 15 నిమిషాల్లో ఆపరేషన్ ముగింపు
- మిస్సైళ్లతో భారీ ఎటాక్
- నెలల ముందే ప్లాన్
- గల్ఫ్ దేశాల మద్దతు ఆరోపణలు
- టెహ్రాన్‌లో అర్ధరాత్రి దాడి
- శాటిలైట్‌తో లొకేషన్ ట్రాక్





# ఈ ఏడాది వేసవి నిప్పుల కొలిమే

# తెలంగాణలో వడగాలుల ముప్పు

- మార్చి-మేలో ఎండల తీవ్రత అధికం
- రాత్రి వేళల్లోనూ పెరిగే ఉష్ణోగ్రతలు
- ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో హీట్ వేవ్ ప్రభావం
- హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ అప్రమత్తం
- వడదెబ్బ కేసులు పెరిగే అవకాశం
- డీహైడ్రేషన్ నివారణకు జాగ్రత్తలు
- మధ్యాహ్నం 11 నుంచి 3 వరకు బయటకు వెళ్లొద్దు

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం)

ఈ ఏడాది భానుడు ఉగ్రరూపం దాల్చనున్నట్లు భారత వాతావరణ శాఖ ఐఎండీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ వేసవి నిప్పుల కొలిమిని తలపిస్తుందని అంటున్నారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఎండల తీవ్రత అధికంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరించింది. పగలుతో పాటు రాత్రి వేళల్లోనూ సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని చెప్పారు. మార్చి-మే ఈ మూడు నెలల మధ్య తెలంగాణలో ఎండ తీవ్రతతోపాటు వడగాలులు వీచే రోజుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.


మిగతా 2 లో


## కేటీఆర్‌కు కొత్త చిక్కులా?

- ఫార్ములా ఈ కేసు మళ్లీ చర్చల్లో
- అర్వింద్ కుమార్ అప్రూవర్‌గా మారుతారా?
- ఏసీబీ దర్యాప్తు వేగం
- ప్రాసిక్యూషన్‌కు అనుమతులు
- చార్జిషీట్ దాఖలుపై చర్చ
- రాజకీయాల్లో ఉత్కంఠ



## కశ్మీర్‌లో వెల్లువెత్తిన నిరసనలు

కరాచీలో యూఎస్ కాన్సులేట్‌కు నిప్పు?

- టియర్ గ్యాస్‌తో పోలీసుల చెదరగొట్టింపు
- భవనానికి స్వల్ప నష్టం
- ఇరాన్‌కు మద్దతుగా నినాదాలు
- కశ్మీర్‌లో భారీ నిరసన ప్రదర్శనలు
- శ్రీనగర్‌లో భద్రత కట్టుదిట్టం



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సోమవారం 02-03-2026

# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): కాకినాడ జిల్లాలోని వేట్లపాలెం బాణాసంచా పేలుడు ఘటన మరువక ముందే మరో రాష్ట్రంలో భారీ పేలుడు సంభవించి 15 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ సంఘటన మహారాష్ట్రలోని నాగ్ పూర్ సమీపంలో కటోల్ ఉన్న బాణాసంచా కర్మాగారం లో చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో భవనంలో 30 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో భవనం కుప్పకూలి పోయింది. ఈ సమాచారం అందుకున్న ఫైర్, పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 15 మంది మృతి చెందగా మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. తాజా నివేదికల ప్రకారం మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా ఈ ప్రమాదానికి గల కారణలతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఖమేనీపై గుప్త దాడి

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హంతమొందించాలని ఎన్నో ఏళ్లుగా విఫల ప్రయత్నాలు చేస్తున్న అమెరికా, ఇజ్రాయెల్ తాజాగా పై చేయి సాధించాయి. తాజాగా ఇరాన్?పై సంయుక్తంగా నిర్వహించిన భీకర వైమానిక దాడిలో ఖమేనీ మరణించారు. ఓ వైపు తమతో ఒప్పందం చేసుకోవాలంటూ ఇరాన్?పై ట్రంప్ ఒత్తిడి తీసుకువస్తునే మరో వైపు ఉన్నట్టుండి విరుచుకుపడటం వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు తెలుస్తోంది. నెలల పాటు ఖమేనీ కదలికలపై సీఐఏ, మొసాద్ సేకరించిన పక్కా సమాచారంతో ఖమేనీని చంపినట్లు తెలుస్తోంది.

15 నిమిషాల్లో ఎటాక్: నిఘా సంస్థలు సేకరించిన సమాచారంతో పాటు టెహ్రాన్ లోని ఆఫీసులో ఖమేనీ ఉన్నట్లు యూఎస్, ఇజ్రాయెల్ నిర్థారణకు వచ్చాయి. శాటిలైట్ ద్వారా ఖమేనీ లొకేశన్ గుర్తించిన 15 నిమిషాల్లోనే మిసైళ్లతో విరుచుకుపడినట్లు తెలుస్తోంది. తొమహాక్ మిస్సైళ్లతో అమెరికా దాడులకు దిగితే ప్రెసిషన్ గైడెడ్ మిస్సైళ్లతో ఇజ్రాయెల్ దాడులకు దిగింది. ఖమేనీ కాంపౌండ్ పై కనీసం 7 మిస్సైళ్లతో దాడులు జరిపినట్లు తెలిసింది. శనివారం అమెరికా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ', ఇజ్రాయెల్ 'ఆపరేషన్ లయన్ రోర్' పేరుతో జరిపిన దాడులు ఇరాన్ మిలటరీ స్థావరాలు మరియు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్నాయనేట్లు పైకి కనిపించాయి. కానీ 'ఆపరేషన్ కిల్ ఖమేని' పేరుతో శనివారం తెల్లవారుజామున 1:15 గంటలకు ఇరాన్‌పై మిస్సైల్స్ తో రెండు దేశాలు ఏకకాలంలో ఎటాక్ చేసినట్లు తాజాగా తెలుస్తోంది. ఈ దాడి కోసం కొన్ని నెలల పాటు ప్లాన్ చేసిన అమెరికా, ఇజ్రాయెల్ రెండు వారాల ముందే డేట్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు చనిపోయారు. కూలిన భవనంలో ఖమేనీ మృతదేహాన్ని గుర్తించినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఖమేనీ టార్గెట్?గా జరిగిన తాజా ఆపరేషన్‌కు సౌదీ, గల్ఫ్ దేశాలు మద్దతుగా నిలిచాయి.

# జీహెచ్ఎంసీ-1955 చట్టానికి సవరణ

మొదటి పేజీ తరువాయి

'క్యూర్ యాక్టు'లో..

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మూడు మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు హైడ్రా, కొత్త డిస్కం, హెచ్ఎండీఏ, జలమండలి, మూడు పోలీసు కమిషనరేట్లు ఉన్నాయి. వీటితోపాటు కోర్ అర్బన్ రీజియన్ ఆధారంగానే రెవెన్యూ జిల్లాల్లో మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే కోర్ అర్బన్ రీజియన్‌లో విపత్తుల నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి అంశాలను సైతం క్యూర్ చట్టంలో చేర్చనున్నట్టు అధికారులు చెబుతున్నారు. హైడ్రా ఏర్పాటు సమయంలో తెలంగాణ ప్రభుత్వం జీహెచ్ఎంసీ చట్టం 1955, 374బీ సెక్షన్ ద్వారా విస్తృతమైన చట్టబద్ధమైన అధికారాలను కల్పించింది.

చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల గుర్తింపు నోటీసుల జారీ, అక్రమ కట్టడాల కూల్చివేత, సీజ్ చేసే అధికారాలు ఈ సంస్థకు ఉన్నాయి. దీంతోపాటు మున్సిపల్ చట్టం–2019, హెచ్ఎండీఏ చట్టం 2008 కింద మున్సిపల్ కమిషనర్లకు ఉండే అధికారాలను హైడ్రా కమిషనర్‌కు కల్పించారు. వీటితోపాటు జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి రావాల్సిన బకాయిలు, జీహెచ్ఎంసీ నుంచి హెచ్ఎండీఏకు డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో రావాల్సిన బకాయిల విషయంలో వివాదాలు ఉన్నాయి. దీంతోపాటు ప్లానింగ్, డెవలప్‌మెంట్ విభాగంలో అధికారాల బదలాయింపు సమస్యలు సైతం ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెట్టే విధంగా 'క్యూర్ చట్టం'లో మార్పులు తీసుకురానున్నారు.

రాష్ట్రంలో రెండు చట్టాలు

రాష్ట్రంలో 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలతో కలిపి 133 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)లకు 'క్యూర్ చట్టం' తీసుకురానున్నారు. మిగిలిన 9 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు 2019 చట్టం ఉన్నది. దీంతో రాష్ట్రంలో రెండు మున్సిపల్, పట్టణాభివృద్ధి చట్టాలు అమలుకానున్నాయని అధికారులు చెబుతున్నారు.

# మహాసముంద్‌లో సరెండర్ వికాస్ లొంగుబాటు



న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): దేశంలో మావోయిస్టులు లేకుండా నిర్మిలించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగారు గడవు ముంచుకు వస్తున్న వేళ మావోయిస్టుల వరుస లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని మహాసముంద్ జిల్లాలో శనివారం రాత్రి బలంగిర్–బర్‌గఢ్–మహాసముంద్ (బిబిఎం) డివిజన్‌కు చెందిన కీలక మావోయిస్టు నేతలు పోలీసుల ముందు లొంగిపోయారు. స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు ముప్పిడి సాంబయ్య అలియాస్ వికాస్?తో పాటు మరో 14 మంది సరెండర్ అయ్యారు. వీరి లొంగుబాటుపై పోలీసులు ఇవాళ మధ్యాహ్నం అధికారిక ప్రకటన చేయనున్నట్లు హిందుస్తాన్ టైమ్స్ వెబ్ సైట్ పేర్కొంది.

సరెండర్ అయింది వీరే: వికాస్ (స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు), దినేష్ (ప్లాటూన్ సభ్యురాలు), కవిత (ప్లాటూన్ సభ్యురాలు), సవిత (ప్లాటూన్ సభ్యురాలు), మంగేష్ (డివిజనల్ కమిటీ సభ్యుడు – బీబీఎం), రింకు (ఏరియా కమిటీ సభ్యుడు), జుగ్ను (ప్లాటూన్ సభ్యుడు), అస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), సస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), సాస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), కేడర్‌లుగా పోలీసులు గుర్తించారు. (ఏరియా కమిటీ సభ్యురాలు), రీటా (ఏరియా కమిటీ సభ్యురాలు), నీల (ఏరియా కమిటీ సభ్యురాలు), మీనా (ప్లాటూన్ సభ్యురాలు) మరియు బేబీ (డివిజనల్ కమిటీ మెంబర్ -- బీబీఎం) ఉన్నారు. లొంగిపోయిన వారిలో ఒకరు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు (ఎస్జెడ్సీఎం), ఇద్దరు బలంగిర్–బర్‌గఢ్–మహాసముంద్ (బీబీఎం డివిజన్‌కు చెందిన డివిజనల్ కమిటీ సభ్యులు (డీవీసీఎంలు), ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎంలు), మరియు ఏడుగురు ప్లాటూన్ సభ్యులు (పీఎంలు) అని అధికారులు తెలిపారు.

జర్నలిస్టుతో సంప్రదింపులు:

లొంగిపోయిన మావోయిస్టులు ఏకె–47 రైఫిళ్లు, రెండు ఎస్ఎల్ఆర్ లు, మూడు .303 రైఫిళ్లు, మూడు 12–బోర్ గన్లు, రెండు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిళ్లు మరియు ఒక 14 మస్కెట్ (మ్యాగజైన్ లేని .303 రైఫిల్)లు పోలీసులకు అందజేశారు. అయితే స్థానిక జర్నలిస్ట్ ఒకరు వీరి లొంగుబాటుకు తొలి సంప్రదింపులకు సహకరించారని ఆ తర్వాత రాష్ట్ర నిఘా విభాగాలు సమన్వయం చేసుకున్నాయని ఓ పోలీసు అధికారి వెల్లడించినట్లు ఈ కథనం పేర్కొంది.

# కేటీఆర్‌కు కొత్త చిక్కులా?

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): తెలంగాణలో మరోసారి ఫార్ములా ఈ రేస్ కేసు అంశం తెరపైకి వస్తోంది. ఈకేసులో ఈసారి సంచలనం నమోదు కాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన సమయంలో ఈ–కార్ రేస్ వ్యవహారాలలో కీలక పాత్ర పోషించిన అర్వింద్ కుమార్ తాజాగా అప్రూవర్ గా మారడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మరోసారి ప్రచారం తెరపైకి వచ్చింది. దీంతో ఇదే నిజం అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కష్టాలు తప్పవా అనే చర్చ జరుగుతోంది.

కేటీఆర్ కు చిక్కులు:

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అరవింద్ కుమార్‌తో పాటు మరో ముగ్గురి పేర్లు నిందితుల జాబితాలో ఏసీబీ పేర్కొంది. ఈ క్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వగా ఇటీవల అర్వింద్ కుమార్ ప్రాకిక్యూషన్‌కు కేంద్ర డీఓపీటీ అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్‌ల ట్రాన్స్ ఫర్స్ లో అర్వింద్ కుమార్ ను పక్కన పెట్టింది. ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. దీంతో అరవింద్ పై త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేసి విచారణ జరపవచ్చనే ప్రచారం జరుగుతోంది. తన విషయంలో పరిస్థితిలు రోజు రోజుకు జఠిలం అయే అవకాశాలు ఉండటంతో ఇక అప్రూవర్ గా మారేందుకు అరవింద్ కుమార్ ఏసీబీ ఉన్నతాధికారులను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతోంది. జరుగుతున్న ప్రచారం మేరకు అరవింద్ కుమార్ అప్రూవర్ అయితే కేటీఆర్ మెడకు మరిన్ని చిక్కులు తప్పవనే చర్చ జరుగుతోంది. ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ అధికారదుర్వినియోగం, నిబంధనలను అతిక్రమించటం వల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం జరిగిందని ఇప్పటికే ఏసీబీ విచారణలో తేల్చింది. వీటికి సంబంధించిన గుట్టు అంతా అరవింద్ కు తెలుసని ఆయన నోరు విప్పితే కేటీఆర్?కు ఇబ్బందులు తప్పవనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఏం జరగబోతోందనే ఉత్కంఠ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

# ఈ ఏడాది వేసవి నిప్పుల కొలిమే తెలంగాణలో వడగాలుల ముప్పు

మొదటి పేజీ తరువాయి

మార్చి నెలలో మాత్రం సాధారణం కన్నా కొద్దిగా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. దాని కారరణంగా వేడిగాలులు సాధారణ స్థితిలోనే నమోదవుతాయని చెప్పారు. ఏప్రిల్ నుంచి మే నెల వరకు పగలుతోపాటు రాత్రి సమయాల్లోనూ అధిక వేడి పరిస్థితులు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నాయని జాగ్రత్తగా ఉండాలంటున్నారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ జిల్లాల్లో ఎండ గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వడదెబ్బ ఉదంతాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆరోగ్యపరమైన నిఘా ఏర్పాటు చేయాలని ఐఎండీ సూచించింది.

కాగా, ఎండాకాలంలో ఎండలు మండిపోతున్నప్పుడు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. దాహం వేయకపోయినా సరే.. రోజంతా తరచుగా నీళ్లు తాగుతూ ఉండాలని దీనివల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉంటుందని చెబుతున్నారు. మంచినీళ్లతో పాటు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి పానీయాలు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన లవణాలు అందుతాయని సూచిస్తున్నారు. బయటకు వెళ్లేటప్పుడు లేత రంగులో ఉండే, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం ఉత్తమమని.. ఇవి గాలి ఆడేలా చేసి శరీరాన్ని చల్లగా ఉంచుతాయని అంటున్నారు.

ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని.. ఈ సమయంలో వీలైనంత వరకు బయటకు వెళ్లకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ఒక వేళ ఎండలోకి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా గొడుగు, టోపీ, లేదా తలపాగా వాడాలని.. కళ్లకు సన్ గ్లాసెస్ ధరించడం వల్ల కళ్లు కూడా దెబ్బతినకుండా ఉంటాయని చెబుతున్నారు. వేసవిలో నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు తగ్గించాలని.. పీచు పదార్థం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కర్బూజ వంటి పండ్లు, కూరగాయలు తీసుకోవాలని.. మద్యం, కాఫీ, టీలు శరీరాన్ని త్వరగా డీహైడ్రేట్ చేస్తాయని కాబట్టి ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు వీటికి దూరంగా ఉండటం మేలని చెబుతున్నారు.

# పలు అంతర్జాతీయ విమానాలు రద్దు

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో అంతర్జాతీయ విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి దుబాయ్, దోహా, కువైట్, ద మామ్, సౌదీ అరేబియా, షార్జా, అబుదాబి, జెడ్డా, మస్కట్ దేశాలకు వెళ్ళవలసిన 23 విమాన సర్వీసులు రద్దు, అలాగే ఆయా ప్రాంతాల నుంచి రావాల్సిన 21 విమాన సర్వీసులు కూడా రద్దు అయినట్లు శంషాబాద్ ఎయిర్ పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు.

# పాకిస్తాన్‌లో అదుపుతప్పిన పరిస్థితి.. కాల్పుల్లో 12 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరిక..

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేసింది. కరాచీ, లాహోర్ మరియు పెషావర్ ప్రాంతాల్లో మరిన్ని నిరసనలు జరిగే అవకాశం ఉన్నందున, అమెరికా పౌరులు అప్రమత్తంగా ఉండాలని, జన సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఇదిలా ఉంటే.. ఖమేనీ మరణం కేవలం పాకిస్తాన్‌నే కాకుండా మొత్తం ముస్లిం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోంది. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో కూడా నిరసనకారులు అమెరికా రాయబార కార్యాలయంపై దాడికి ప్రయత్నించగా భద్రతా దళాలు బాష్పవాయువు ప్రయోగించాయి. ఇరాన్–అమెరికా–ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఈ ఘర్షణలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతానికి కరాచీలో అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# కశ్మీర్‌లో వెల్లువెత్తిన నిరసనలు.. కరాచీలో యూఎస్ కాన్సులేట్‌కు నిప్పు?

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణంతో.. పాకిస్థాన్లోని మతస్తులు ఆందోళనకు దిగారు. కరాచీలో ఉన్న యూఎస్ కాన్సులేట్ పై దాడికి యత్నించగా.. పోలీసులు ఆందోళనకారుల్ని అడ్డుకున్నారు. కాన్సులేట్ పై కర్రలు, రాళ్లతో నిరసనకారులు విరుచుకుపడ్డారు. ఇరాన్ కు మద్దతుగా నినాదాలు చేస్తూ.. కాన్సులేట్ గేట్లను దాటుకుని లోపలికి వెళ్లి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. భవనంలోని కొన్ని భాగాలకు నిప్పంటుకోగా.. వెంటనే ఫైరింజన్ల సహాయంతో ఆర్పివేసినట్లు తెలుస్తోంది. నిరసనకారుల ఆందోళన మిన్నంటడంతో.. అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది.

అయతుల్లా అలీ ఖమేనీ మరణానికి నిరసనగా జమ్మూ కాశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో భారీ ప్రదర్శనలు జరిగాయి. శ్రీనగర్‌లోని షియా ముస్లింలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి అమెరికా, ఇజ్రాయెల్ వ్యతిరేక నినాదాలు చేశారు. నిరసనకారులు ఖమేనీ చిత్రపటాలను, నల్ల జెండాలను చేతబూని సంతాపం వ్యక్తం చేశారు."మా ప్రియతమ నాయకుడు ఖమేనీ అమరుడయ్యారు" అంటూ నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనల నేపథ్యంలో కశ్మీర్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): వేసవి ప్రారంభంలోనే రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. టీజీఎన్?పీడీసీఎల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం గరిష్ట విద్యుత్ డమాండ్ 6,057 మెగావాట్లు నమోదు కాగా ఆదివారానికి ఆ రికార్డు చెరిగిపోయింది. తాజాగా ఇవాళ చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,267 మెగావాట్లు నమోదైనట్లు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. దీంతో నిన్న నమోదైన హై పీక్ డిమాండ్ కొన్ని గంటల వ్యవధిలోనే అధిగమించిపోయింది. ఈ పరిణామం ఎన్?పీడీసీఎల్ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇది సంస్థ ముందస్తుగా తీసుకున్న ప్రణాళికాబద్ధమైన చర్యల ఫలితమని స్పష్టం చేశారు.

మేము సిద్ధం: రోజురోజుకు ఎండలు పెరుగుతుండటంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని తెలిపారు. అయినప్పటికీ, ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో అంతరాయం రాకుండా విద్యుత్ అందించేందుకు సంస్థ పూర్తిగా సమాయత్తమై ఉందని సీఎండీ పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, దిశానిర్దేశంతో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. వచ్చే వేసవిలో డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకు సంస్థ పూర్తిగా సిద్ధంగా ఉందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నామని సీఎండీ వివరించారు.

# యూఎస్ ఎంబసీలపై ఇరాన్ దాడులు.. మళ్లీ ట్రంప్ వార్నింగ్



న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): ఖమేనీ హత్యకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించిన ఇరాన్.. గంటల వ్యవధిలోనే ప్రతీకార చర్యల్ని ప్రారంభించింది. దీంతో మిడిల్ ఈస్ట్ కంట్రీస్ లో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చినట్లైంది. మిడిల్ ఈస్ట్ లో ఉన్న మొత్తం 27 అమెరికా స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు ఇరాన్ సైన్యం వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ పై కూడా క్షిపణులతో విరుచుకుపడుతోంది. దుబాయ్, దోహాలోని యూఎస్ స్థావరాలు, లెబనాన్ లోని యూఎస్ ఎంబసీపై దాడులు చేసింది. అమెరికా హద్దు మీరిందని అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ మరోసారి హెచ్చరించింది. యూఎస్ సైనిక స్థావరాలపై భీకర దాడులు తప్పవని, ఈ దాడుల్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రకటించింది. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్, కువైట్లలో సైరన్ లు మోగాయి.

ట్రంప్ మళ్లీ వార్నింగ్: ఇరాన్ తమపై ప్రతీకార దాడులు చేయకపోవడమే ఆ దేశానికి మంచిదని సూచించారు. ప్రతీకార దాడులు చేస్తే మరింత తీవ్రంగా బదులిస్తామని, ఎవరూ ఊహించని రీతిలో దాడులుంటాయని హెచ్చరించారు.

# చనిపోతావని చెప్పిన జ్యోతిష్యుడు.. భయంతో యువతి ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

జ్యోతిష్యుడి మాటలను గుడ్డిగా నమ్మిన విద్యాజ్యోతి, ఎనిమిది రోజుల పాటు నిష్ఠగా పూజలు నిర్వహించింది. శుక్రవారం పూజ ముగింపులో భాగంగా తాళిని తీయడానికి గదిలోకి వెళ్లిన ఆమె, మరణం పట్ల నెలకొన్న భయాందోళనలతో తీవ్ర మనస్తాపానికి గురై ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ఆమె ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కిటికీ గుండా చూడగా, విద్యాజ్యోతి నిర్జీవంగా కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. విద్యాజ్యోతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 'అనుమానాస్పద మృతి' కింద కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ జ్యోతిష్యుడి ప్రమేయం, ఇతర కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేశారు. చనిపోతాననే భయం, ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం స్థానికంగా అందరిని ఆశ్చర్యానికి, విషాదానికి గురిచేసింది.

# కుమార్తెను నదిలోకి విసిరేసిన మహిళ.. ఆమె దూకబోగా కాపాడిన వ్యక్తి

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): తల్లితో గొడవ కారణంగా ఒక మహిళ నది వద్దకు చేరుకున్నది. కుమార్తెను నదిలోకి విసిరేసింది. ఆ తర్వాత ఆమె కూడా నదిలో దూకేందుకు ప్రయత్నించింది. ఒక వ్యక్తి ఆ మహిళను కాపాడాడు. నదిలో మునిగిన ఆమె కుమార్తె కోసం గాలిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 30 ఏళ్ల రుబినా యాదవ్ వివాదం నేపథ్యంలో అత్తింటి కుటుంబాన్ని వీడింది. గత ఐదేళ్లుగా ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఇంట్లో నివసిస్తున్నది.

కాగా, శుక్రవారం రుబినా యాదవ్, ఆమె తల్లి మధ్య గొడవ జరిగింది. దీంతో సాయంత్రం ఐదు గంటల సమయంలో ఐదేళ్ల కుమార్తె పింకీని తీసుకుని యమునా నది వద్దకు ఆమె చేరుకున్నది. కుమార్తెను నదిలోకి విసిరేసింది. ఆ తర్వాత నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు పయత్నించింది.

మరోవైపు గమనించిన ఒక వ్యక్తి రుబినాను కాపాడాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కుమార్తెను నదిలోకి విసిరేసినట్లు రుబినా చెప్పింది. దీంతో ప్రయాగ్‌రాజ్ నుంచి రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాన్ని రప్పించారు. నదిలో మునిగిన ఆ బాలిక కోసం గాలిస్తున్నారు. రుబినాకు ఏడేళ్ల కొడుకు చింటు కూడా ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# మధ్యప్రాచ్య యుద్ధ పరిస్థితుల ప్రభావం.. సిబిఎస్ఈ పరీక్షలు వాయిదా

న్యూస్ డెస్క్, 01 మార్చి (ఇది కద నిజం): ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్య దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న అస్థిరమైన పరిస్థితుల నెలకొన్నాయి. ఈ పరిస్థితులు దృష్ట్యా, సోమవారం నాడు జరగాల్సిన 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సిబిఎస్ఈ కీలక ప్రకటన చేసింది. బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఓమన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లోని విద్యార్థులు, పాఠశాలల భద్రతను దృష్టిలో ఉంచుకుని బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. సోమవారం పరీక్ష రాయాల్సిన విద్యార్థులు ఈ మార్పును గమనించాలని, ఆందోళన చెందవద్దని బోర్డు సూచించింది. కేవలం మధ్యప్రాచ్య ప్రాంతంలోని పరీక్షా కేంద్రాలకు మాత్రమే ఈ వాయిదా వర్తిస్తుందని, మిగిలిన దేశాల్లో, భారతదేశంలో పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. వాయిదా పడిన ఈ పరీక్షలకు సంబంధించిన కొత్త తేదీలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రకటిస్తామని తెలిపింది. విద్యార్థులు,తల్లిదండ్రులు తాజా సమాచారం కోసం తమ పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించాలని, సిబిఎస్ఈ అధికారిక పోర్టల్‌ను క్రమం తప్పకుండా గమనించాలని కోరింది.

# నవాబుపేటలో ఆర్ఎస్ఎస్ ‘శాఖల సంగమం’

## హిందూ సమాజం ఐక్యం కావాలని పిలుపు



ఇది కద నిజం ,నవాబుపేట, మార్చి 01: మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వయంసేవకుల ‘శాఖల సంగమం’ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, యువతలో దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా స్వయంసేవకులు ప్రదర్శించిన క్రమశిక్షణ, దేశభక్తి భావనలు చూపరులను ఆకట్టుకున్నాయి. 1925లో విజయదశమి పర్వదినాన నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ చేత స్థాపించబడిన ఈ సంస్థ, నేడు 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. హెడ్గేవార్ అనంతరం ఎం.ఎస్. గోల్వాల్కర్, ప్రస్తుతం మోహన్ భగవత్ వంటి నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందని వక్తలు గుర్తుచేశారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం, హిందూ రాష్ట్ర భావజాలాన్ని వ్యాప్తి చేయడం సంస్థ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ సంగమం కార్యక్రమంలో పాల్గొన్న సంఘ్ పెద్దలు మాట్లాడుతూ నేటి యువత ధర్మరక్షణ కోసం, దేశాభివృద్ధి కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో కూడిన జీవనం, సేవా దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. హిందూ సమాజం ఐకమత్యంతో ఉన్నప్పుడే దేశం బలంగా ఉంటుందని, ప్రతి స్వయంసేవక తనవంతు బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు, యువకులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో శ్లోక స్కూల్ విద్యార్థుల హవా

## - గ్రీన్ బెల్ట్ సాధించిన 13 మంది చిన్నారులు




ఇది కద నిజం, కుక్కునూరు : కరాటే పోటీల్లో శ్లోక కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచారు. భద్రాచలం పట్టణంలోని కేఎస్ఆర్ గార్డెన్ భవనంలో ఆదివారం సుమన్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే, డు అకాడెమీ ఇండియా పేరుతో కరాటే ట్రైనింగ్ , బెల్ట్ గ్రేడింగ్ 2026 పోటీలను నిర్వహించారు. ఇందులో కరాటే కోచ్ 7వ డాన్ ముత్తు తేజ శిక్షణలో, స్కూల్ పీఈటీ సోడే దేవి ఆధ్వర్యంలో శ్లోక స్కూల్‌కు చెందిన 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కటాస్ విభాగంలో జరిగిన ఈ పోటీల్లో శ్లోక స్కూల్ విద్యార్థులందరూ అద్భుతమైన ప్రదర్శనతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకున్నారు. తద్వారా పాల్గొన్న విద్యార్థులు అందరూ ‘గ్రీన్ బెల్ట్’ లతో పాటు సర్టిఫికెట్‌లను గెలుచుకున్నారు. వీటిని ఇండియన్ గ్రాండ్ మాస్టర్, తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జల్లెల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. తద్వారా ఈ 13 మంది చిన్నారులు రెండో కటాకు అర్హత సాధించారు. గ్రీన్ బెల్ట్ సాధించిన వారిలో బనారి లవంతిక, దారా హర్షిత, షేక్ ఫర్హానా, వాగే భవిష్య, మాదాబత్తుల మౌనిక, చింతా సాత్విక, మాదాబత్తుల దేవి నిహారిక, లాడే గ్రీష్మంత్, లాడే శ్రీ సాయి చరణ్, పుచ్చకాయల దినేష్, పడియా తజేవత్ మారుతి నాయక్, కుర్సం నాగ వెంకట వినోద్, మజ్జూరి వరుణ్‌లు ఉన్నారు. అద్భుతమైన ప్రదర్శనతో మెప్పించిన శ్లోక స్కూల్ విద్యార్థులపై కుక్కునూరు మండలం వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# బాబా సాహెబ్, జగ్ జీవన్ రామ్‌ల విగ్రహాల ఏర్పాటు




ఇది కద నిజం ,సికింద్రాబాద్ : బాబా సాహెబ్ డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ ఆశయాలు నిరంతరం అనుసరణీయాలని, అందుకే ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహం తో పాటు బాబు జగ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహాన్ని సీతాఫలమండీ కూడలిలో తన స్వంత ఖర్చుతో ఏర్పాటుచేయనున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్ జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు పనులను, కూడలిని సుందరీకరించే పనులను పద్మారావు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని తరాలు మారినా ప్రజల్లో చైతన్యం తెచ్చి పీడితులకు సమాన అవకాశాలు కలిగేలా అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు కృషి చేశారని తెలిపారు. అందమైన కూడలిగా సీతాఫలమండీ రూపుదిద్దుకోనుందని ఆయన తెలిపారు. సీతాఫలమండీ ఎస్.సీ., ఎస్. టీ. సంఘాల నేతలతో పాటు బీ. ఆర్. ఎస్. నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# కోటంచ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాన్ని దర్శించిన భూపాలపల్లి భాజపా జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి

## కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## -నూతన చైర్మన్ సంపత్ రావుకు సన్మానం



ఇది కద నిజం, భూపాలపల్లి రేగొండ: రేగొండ మండలం పరిధిలోని ప్రసిద్ధ కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంను ఏడునూతుల నిశిధర్ రెడ్డి సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ఆయన ఆలయ నిర్వాహకులతో చర్చించారు.ఇదే వేడుకలో ఆలయ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆలయ నిర్వహణను పారదర్శకంగా,భక్తులకు అనుకూలంగా కొనసాగిస్తూ ఆలయ వైభవాన్ని మరింత పెంచాలని నిశిధర్ రెడ్డి ఆకాంక్షించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా తాగునీరు, దర్శన ఏర్పాట్లు, శుభ్రత వంటి అంశాలను బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దాసరి తిరుపతి రెడ్డి, లింగపల్లి ప్రసారావు, పెండల రాజు, ఎర్రబాటి శివకృష్ణ, బీజేవైఎం జిల్లా నాయకులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం భక్తి వాతావరణంలో నిర్వహించబడగా, స్థానిక భక్తులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# స్టేషన్ ఘనపూర్ లో పేకాట గుట్టురట్టు

## 9 మంది అదుపులోకి -నగదు, వాహనాల స్వాధీనం



ఇది కద నిజం, స్టేషన్ ఘనపూర్ మార్చి 01:స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి క్రాస్‌రోడ్డు రిజర్వాయర్ సమీప మామిడి తోటలో రహస్యంగా కొనసాగుతున్న పేకాట ఆటను పోలీసులు భగ్నం చేశారు. విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు.పోలీసులను గమనించిన పేకాట రాయుళ్లు అక్కడి నుంచి పరారయ్యేందుకు యత్నించగా, ముగ్గురు వ్యక్తులు సంఘటనా స్థలంలోనే పట్టుబడ్డారు.మిగిలిన వారిని పోలీసులు వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యలో మొత్తం తొమ్మిది మంది అరెస్టు అయ్యారు.సీఐ జి. వేణు వెల్లడించిన వివరాల ప్రకారం, సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి పేకాటకు ఉపయోగించిన రూ.4,220 నగదు మరియు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారంతా స్థానికులేనని తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీఐ హెచ్చరించారు. దాడిలో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అభినందించారు.

# పోయిన మొబైల్ ని గుర్తించి బాధితునికి అందించిన కొత్తపల్లి గోరి పోలీసులు

## సి ఈ ఐ ఆర్ సాయంతో పోయిన మొబైల్‌ను గుర్తించిన పోలీసులు




ఇది కద నిజం, భూపాలపల్లి కొత్తపల్లి గోరి: కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ కోల్పోయిన బాధితునికి పోలీసులు సత్వర చర్యలతో సహాయం చేసి మొబైల్‌ను తిరిగి అందజేశారు.బాధితుడు సురేష్,నర్సంపేట నివాసి,ఇటీవల మేడారం జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది.సురేష్ తన ద్విచక్ర వాహనంపై రేగొండ నుంచి జాకారం వైపు ప్రయాణిస్తుండగా, సుల్తాన్పూర్ గ్రామం పరిధిలో మొబైల్ ఫోన్ అనుకోకుండా జారిపడింది. అనంతరం బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, అధికారులు కేసును నమోదు చేసి కేంద్ర ప్రభుత్వ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను ట్రాక్ చేయడం ప్రారంభించారు.సాంకేతిక ఆధారాల ఆధారంగా మొబైల్ ఫోన్ ఆచూకీని గుర్తించి అది ఒంగోలు జిల్లాలో ఉన్నట్టు ధృవీకరించారు. సంబంధిత ప్రాంత పోలీసులతో సమన్వయం చేసి మొబైల్‌ను స్వాధీనం చేసుకుని,ఎస్సై సాకపురం దివ్య ఆధ్వర్యంలో బాధితునికి అధికారికంగా తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ, ప్రజలు మొబైల్ ఫోన్లు కోల్పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుంటే, సాంకేతిక సహాయంతో వాటిని గుర్తించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ హరీష్ సహా సిబ్బంది పాల్గొన్నారు.పోలీసుల వేగవంతమైన చర్యలకు బాధితుడు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా పోలీసుల సేవలను అభినందించారు.

# బహ్రెయిన్‌లో ఇరాన్ భీకర దాడులు

## తెలుగు వారి పరిస్థితిపై స్పీకర్ అయ్యన్న ఆరా




ఏపీ న్యూస్, 01 మార్చి (ఇది కద నిజం): ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. అయితే ఇజ్రాయిల్, అమెరికాకు మద్దతు తెలిపిన దేశాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. తాజాగా బహ్రెయిన్‌లోని యూఎస్ బేస్‌పై ఇరాన్ క్షిపణి దాడి చేసింది. ఈ దేశంలో తెలుగువాళ్లు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన 50 వేల మంది తెలుగు వాళ్లు బహ్రెయిన్‌లో నివసిస్తున్నారు. యూఎస్ నేవీ బేస్‌కు పది కిలో మీటర్ల దూరంలో ఏపీ ప్రజలు ఉంటున్నారు. ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం రాష్ట్రం నుంచి వెళ్లి అక్కడ నివసిస్తున్నారు. మరో పది రోజుల పాటు బహ్రెయిన్‌పై ఇరాన్ దాడులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో అక్కడ చిక్కుకున్న వారి కోసం రాష్ట్రంలోని వాళ్ల కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. తమ వారిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించాలని వేడుకుంటున్నారు.

బహ్రెయిన్‌లో తెలుగువారి యోగక్షేమాలపై అయ్యన్న ఆరా

ఈ నేపథ్యంలో ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు బహ్రెయిన్‌లోని ప్రవాస తెలుగువారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఇరాన్ దాడులు చేస్తున్న తరుణంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తెలిపారు. ఏపీకి చెందిన సుమారు 50 వేల మంది అక్కడ వివిధ ఉద్యోగాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువ సంఖ్యలో బహ్రెయిన్‌లో ఉంటున్నారని తెలిపారు. ఉపాధి నిమిత్తం వెళ్లి అక్కడే స్థిరపడ్డారని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఎన్నారై శెట్టి సతీశ్ కు తాను ఫోన్ చేశానని, బహ్రెయిన్‌లో తెలుగువారి యోగక్షేమాలపై అడిగి తెలుసుకున్నానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. అక్కడ ఉన్న తెలుగు వాళ్లు చాలా అప్రమత్తంగా ఉండాలని, ఏపీఎన్ఆర్టీ ద్వారా సహాయం చేసేందుకు ప్రభుత్వం రెడీగా ఉందని తెలిపారు. అవసరమైతే స్వస్థలానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతోనూ మాట్లాడి చర్యలు తీసుకుంటామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు.

# అంగన్‌వాడీలకు గుడ్ న్యూస్..

## 9 డిమాండ్లు పరిష్కరించిన ప్రభుత్వం



ఏపీ న్యూస్, 01 మార్చి (ఇది కద నిజం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలపై దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా అంగన్ వాడీల 9 డిమాండ్లను సైతం నెరవేర్చింది. మొత్తం 10 డిమాండ్లలో ఒకటి మాత్రమే మిగిలి ఉంది. ఈ డిమాండ్‌ను కూడా త్వరలోనే తీర్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి అంగన్ వాడీల డిమాండ్లపై ఆమె మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మూడుసార్లు జీతాలు పెంచామని గుర్తు చేశారు. అంగన్ వాడీ సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరించాలని అంగన్ వాడీలు 40 రోజులు ధర్నా చేస్తే కనీసం స్పందించలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్ వాడీ సిబ్బంది పది డిమాండ్ల చేసిందని, అందులో 9 నెరవేర్చామని తెలిపారు. మరో డిమాండ్‌పై సమగ్ర పరిశీలన చేస్తున్నామని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.



# సినిమా న్యూస్



## సమాజం కోసం పెళ్లి చేసుకోను


టాలీవుడ్ ఎవర్ గ్రీన్ బ్యూటీ త్రిష వయసు పెరుగుతున్నా కొద్దీ తన గ్లామర్‌తో, నటనతో కుర్ర హీరోయిన్లకు సవాల్ విసురుతోంది. 42 ఏళ్లు వచ్చినా ఇప్పటికీ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా ఉన్న త్రిష పెళ్లి గురించి సోషల్ మీడియాలో నిత్యం ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంటుంది. అయితే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన పెళ్లిపై వస్తున్న రూమర్లకు ఆమె ఫుల్ స్టాప్ పెట్టడమే కాకుండా, తన మనసులో ఉన్న అసలు భయాన్ని బయటపెట్టింది. చాలామంది తనను పెళ్లి ఎప్పుడని అడుగుతుంటారని, కానీ ఆ ప్రశ్నకు తన దగ్గర ఇప్పటికీ సరైన సమాధానం లేదని త్రిష స్పష్టం చేసింది. “కేవలం సమాజం కోసమో లేదా వయసు అయిపోతుందనే భయం తోనో నేను పెళ్లి చేసుకోను. నాకంటూ కొన్ని ఇష్టాలు ఉన్నాయి. నాకు నచ్చిన, నన్ను అర్థం చేసుకునే సరైన వ్యక్తి దొరికితేనే పెళ్లి పీటలు ఎక్కుతాను.

ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే, జీవితాంతం ఒంటరిగా ఉండటానికైనా నేను సిద్ధమే” అని త్రిష కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. త్రిష పెళ్లికి దూరంగా ఉండటానికి ప్రధాన కారణం విడాకులు అనే భయం అని ఆమె మాటలను బట్టి అర్థమవుతోంది. “నేను ఒక వ్యక్తిని పెళ్లి చేసుకున్నానంటే అది జీవితాంతం కలిసి ఉండటానికే కావాలి. పెళ్లి చేసుకున్న కొన్నాళ్లకే మనస్పర్థలు వచ్చి విడాకుల కోసం కోర్టుల చుట్టూ తిరగడం నాకు అస్సలు ఇష్టం లేదు. అందుకే తొందరపడి తప్పుడు నిర్ణయం తీసుకోను” అని స్పష్టం చేసింది. పెళ్లి అనేది సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాకూడదని, జీవితాంతం కలిసి ఉండగలమని నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని అభిప్రాయపడ్డారు. అలాగే తాను ఎంతోమంది పెళ్లి చేసుకుని ఇబ్బందులు పడుతున్న వారిని చూశానని వెల్లడించింది.

“నా స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేకపోయినా కేవలం పెళ్లి చేసుకోవాలి కాబట్టి చేసుకొని, ఇప్పుడు బలవంతంగా జీవితాలను కొనసాగిస్తున్నారు. అలాంటి నరకాన్ని నేను అనుభవించలేను. ఇష్టం లేని వ్యక్తితో కలిసి బతకడం కంటే ఒంటరిగా ఉండటమే మేలు” అని ఆమె ధీమాగా చెప్పింది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే, త్రిష ప్రేమలో పడాలని అనుకోవడం లేదట. “నాకు ఒక మంచి లైఫ్ పార్ట్నర్ కావాలి. నా ఆలోచనలను పంచుకునే వాడు, నన్ను గౌరవించే వాడు దొరికితే తప్పకుండా నా జీవితాన్ని అతనితో పంచుకుంటాను” అని తన మనసులోని మాటను బయటపెట్టింది. మొత్తానికి త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పెళ్లి విషయంలో ఆమెకున్న క్లారిటీని చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. జీవితాంతం బాధపడేకంటే, సరైన వ్యక్తి కోసం వేచి ఉండటమే మంచిది అంటూ ఆమెకు మద్దతు తెలుపుతున్నారు.



## సూర్య 46 టైటిల్ హంగామా షురూ




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ చూబతీఅఝు46. ఈ సినిమాలో సూర్య సరసన యంగ్ బ్యూటీ మమిత బైజు కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటి రాధిక, బాలీవుడ్ స్టార్ రవీనా టాండన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తుండగా, నిమిష్ రవి కెమెరా బాధ్యతలు, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. అయితే తాజాగా ఈ చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది.

ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మార్చి 2వ తేదీ సోమవారం ఉదయం 10:18 గంటలకు విడుదల చేయబోతున్నట్లు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ‘ఒక అద్భుతమైన దృశ్యకావ్యం సిద్ధమవుతోంది.. మీరు విస్మరించలేని ఉనికి ఇది’ అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన చేసిన పోస్ట్ ఇప్పుడు ఫ్యాన్స్‌లో భారీ అంచనాలను పెంచేసింది. వెంకీ అట్లూరి గతంలో ‘సార్’ సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో ఘనవిజయం సాధించగా, ఇప్పుడు సూర్యతో కలిసి ఒక విభిన్నమైన కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మరి అప్ డేట్ ఎలా ఉంటుందో చూడాలి.

### యుద్ధ మేఘాల మధ్య ‘డ్రాగన్’ షూటింగ్

## చివరి నిమిషంలో ఎన్టీఆర్ సేఫ్!



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు టాలీవుడ్‌ను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేశాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న భీకర పోరుతో అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతుండగా, మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రం ‘డ్రాగన్’ చిత్ర యూనిట్ తృటిలో పెను ముప్పు నుంచి తప్పించుకున్నట్లైంది. గత కొన్ని రోజులుగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు ప్రతిదాడులతో పరిస్థితులు యుద్ధానికి దారితీశాయి. అమెరికా బేస్ క్యాంపులపై ఇరాన్ దాడులు చేయడంతో, భద్రతా కారణాల దృష్ట్యా జోర్డాన్, ఇరాక్, యూఏఈ వంటి దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. జోర్డాన్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా భారతీయులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. సరిగ్గా ఇదే సమయంలో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ బృందం జోర్డాన్‌లో షూటింగ్‌లో ఉండటంతో అభిమానుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

నిజానికి ఈ షెడ్యూల్ మార్చి మొదటి వారం వరకు కొనసాగాల్సి ఉంది. అయితే, అక్కడి మారుతున్న రాజకీయ పరిణామాలను, యుద్ధ వాతావరణాన్ని ముందే పసిగట్టిన దర్శకుడు ప్రశాంత్ నీల్ అప్రమత్తమైనట్లు తెలిసింది. ప్లాన్ చేసిన దానికంటే ముందే పనులను వేగవంతం చేసి, ఫిబ్రవరి 22నే షూటింగ్ ముగించుకుని చిత్ర యూనిట్‌తో కలిసి ఇండియాకు తిరుగు ప్రయాణమయ్యారు. ఒకవేళ మరో నాలుగు రోజులు ఆలస్యమై ఉంటే, విమాన రాకపోకలు నిలిచిపోయి వందలాది మంది చిత్ర సభ్యులతో పాటు ఎన్టీఆర్ కూడా అక్కడే చిక్కుకుపోయే పరిస్థితి ఉండేదని టాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఈ జోర్డాన్ షెడ్యూల్‌లో సినిమాకే అత్యంత కీలకమైన ఘట్టాలను చిత్రీకరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. జోర్డాన్ ఎడారి ప్రాంతాల్లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను ఎన్టీఆర్ డూప్ లేకుండా స్వయంగా చేశారని తెలుస్తోంది. ఒక భారీ బడ్జెట్ సాంగ్‌ను కూడా అక్కడి అద్భుతమైన లొకేషన్లలో షూట్ చేశారని సమాచారం. ఎన్టీఆర్ సురక్షితంగా హైదరాబాద్ చేరుకోవడంతో నందమూరి అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై జరగబోయే షూటింగ్ అంతా రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్న ఈ చిత్రం 2026, జూన్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది

## ‘క్రిష్ 4’ విషయంలో


### హృతిక్ రోషన్ షాకింగ్ నిర్ణయం




భారతీయ వెండితెరపై సూపర్ హీరో అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు ‘క్రిష్’. హృతిక్ రోషన్ హీరోగా రాబోతున్న ‘క్రిష్ 4’ కోసం దేశవ్యాప్తంగా సినీ ప్రియులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. రీసెంట్‌గా ‘వార్ 2’తో సెన్సేషన్ క్రియేట్ చేసిన హృతిక్, తన తదుపరి చిత్రంగా క్రిష్‌ను సెట్స్ పైకి తీసుకెళ్తారని అందరూ భావించారు. కానీ, తాజా సమాచారం ప్రకారం హృతిక్ తన ఫోకస్‌ను ఒక భారీ సౌత్ ఇండియన్ ప్రాజెక్ట్ వైపు మళ్లించినట్లు తెలుస్తోంది.

హృతిక్ రోషన్ తన కెరీర్‌లో మొదటిసారి ఒక సౌత్ ఇండియన్ నిర్మాణ సంస్థతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ‘కేజీఎఫ్’, ‘సలార్’ వంటి భారీ చిత్రాలను నిర్మించిన కన్నడ నిర్మాణ సంస్థ హోంబళే ఫిల్మ్స్ తో హృతిక్ ఒక క్రేజీ ప్రాజెక్ట్ లాక్ చేసుకున్నారు. తాజా నివేదికల ప్రకారం, హృతిక్ ‘క్రిష్ 4’ కంటే ముందే ఈ హోంబళే ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్నారట. ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్లో భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతోందని సమాచారం.దీంతో హృతిక్ సొంత దర్శకత్వ పర్యవేక్షణలో రానున్న ‘క్రిష్ 4’ స్క్రిప్ట్ వర్క్ ఇంకా పూర్తి స్థాయిలో సిద్ధం కాలేదని, అందుకే ఈ గ్యాప్‌లో సౌత్ ప్రాజెక్టును ముగించాలని ఆయన ప్లాన్ చేస్తున్నారట. దశాబ్ద కాలంగా ‘క్రిష్’ కోసం వెయిట్ చేస్తున్న అభిమానులకు ఇది కొంత నిరాశ కలిగించే విషయమే.. అయినా, హోంబళే వంటి సంస్థతో హృతిక్ సినిమా అంటే అది ఏ రేంజ్‌లో ఉంటుందోనన్న ఆసక్తి కూడా నెలకొంది.

## ప్రభాస్ ఫ్యాన్స్ గెట్ రెడీ




‘రెబల్ స్టార్’ ప్రభాస్ కెరీర్‌లో అత్యంత స్టైలిష్ యాక్షన్ డ్రామాగా నిలిచిన చిత్రం ‘మున్నా’. దాదాపు 19 ఏళ్ల క్రితం విడుదలైన ఈ సినిమా.. ప్రభాస్ బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్‌తో అప్పట్లో యూత్‌లో ఒక ట్రెండ్ సెట్ చేసింది. కానీ కమర్షియల్‌గా మాత్రం వర్కౌట్ కాలేదు. అయితే ఈ చిత్రాన్ని మరోసారి వెండితెరపై చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మధ్య టాలీవుడ్‌లో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మార్చి 6న మున్నా మూవీని గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేయబోతున్నారు.

మున్నా చిత్రంను అత్యాధునిక 4కే టెక్నాలజీతో, వెండితెరపై మరింత గ్రాండ్‌గా ప్రదర్శించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరో వారం రోజుల్లో ఈ చిత్రం థియేటర్లలోకి రానుండటంతో.. సోషల్ మీడియాలో ప్రభాస్ అభిమానులు సెలబ్రేషన్స్‌కు ప్లాన్ చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం ద్వారా వంశీ పైడిపల్లి దర్శకుడిగా పరిచయమయ్యారు. హారిస్ జయరాజ్ అందించిన సంగీతం అప్పట్లో ఒక సంచలనం. ఇప్పటికీ ఆ పాటలు సంగీత ప్రియులను అలరిస్తూనే ఉన్నాయి.

మున్నా సినిమాలో ప్రభాస్ సరసన గోవా బ్యూటీ ఇలియానా హీరోయిన్‌గా నటించగా.. విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో మెప్పించారు. ముఖ్యంగా, తండ్రీకొడుకుల మధ్య సాగే మైండ్ గేమ్ అండ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ. ఒకవైపు ప్రభాస్ ‘స్పిరిట్’, ‘కల్కి’ వంటి చిత్రాలతో బిజీగా ఉండగా.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం మున్నా సినిమాను మరోసారి థియేటర్ ఎక్స్‌పీరియన్స్ చేయడాని సిద్ధమవుతున్నారు.